ఆ గదిలో వాతావరణం గంభీరంగా వుంది.

రాజేశ్వరి వంక చూడడానికే భయపడ్డట్టుగా నందిని గదిలో ఓ మూల ఒదిగి కూర్చుంది.

రాజేశ్వరి కళ్లనిండా నీరు.

తన బ్రతుకెందుకింత దుర్భరంగా తయారవుతోంది? తనెవరికి ఏ ద్రోహం చేసిందని? కట్టుకున్న భర్త ఎందుకూ కొరగాకుండా తన పాలిట శత్రువులా మారి, తన బ్రతుకును మాడ్చి మసి చేస్తే, ఉన్న ఇద్దరు కూతుళ్లలో మొదటిది ఇలా తయారయ్యింది. తన బ్రతుకులో సుఖం, సంతోషం అన్నవి లేవా?

# కథ

# ఆడదంటే అలుసా?

రాజేశ్వరికి గట్టిగా ఏడవాలని వుంది. కానీ గుండె లోంచి దుఃఖం పెల్లుబికి రావడం లేదు.

బాగా దెబ్బలు తిన్న నందిని తల వంచుకుని, ఏడుస్తూ వుంది.

చాలా సమయం గడిచాక, రాజేశ్వరి కూర్చున్న కుర్చీ లోంచి లేచి, నందిని దగ్గరకు వచ్చింది.

''చిన్నీ..'' పిలిచింది నందినిని.

కంటినిండా నీళ్లతో తలెత్తి తల్లివంక చూసింది నందిని.

మొహం నిండా భయం. కళ్లనిండా ఆందోళన కనిపించాయి రాజేశ్వరికి కూతురిలో.

అంతదాకా రాక్షసంగా కొట్టిన మనిషే, ఇప్పుడు-''చిన్నీ! ఎందుకిలా చేశావురా?'' అంది ఏడుపు తన్నుకు వస్తుండగా.

''అమ్మా!'' నందిని తల్లిని అల్లుకుంది లతలా.

నందినిని అక్కున చేర్చుకుని, వెన్నుమీద నిమురుతూ- ''ఎందుకమ్మా నన్నిలా బాధ పెడతావు. రేపు రేపు ఈ విషయం పదిమందికి తెలిస్తే ఇంకేమన్నా వుందా?'' నిదానంగా ఒక్కోమాటే ఒత్తిపలుకుతూ అంది రాజేశ్వరి.

''అతను..అతను చాలా మంచివాడమ్మా నన్ను మోసం చేయడు?'' ఏడుస్తూ అంది నందిని.

పేలవంగా నవ్వింది రాజేశ్వరి.

''ఎంత పిచ్చిదానివే నువ్వు! ఇంకా వాడు నిన్ను పెళ్లి చేసుకుంటాడనే అనుకుంటున్నావా?'' అడిగింది తరువాత.

''అలా అనకమ్మా! అతను చాలా మంచివాడు'' నమ్మకంగా అంది నందిని.

''తెలుస్తూనే వుంది వాడి మంచి. అమాయకురాల్ని మోసం చేసి, చెడగొట్టినవాడు మంచివాడెలా అవుతాడు. వంచకుడవుతాడు గానీ--'' అనుకుంది మనసులో రాజేశ్వరి.

తరువాత కూతురితో అంది.

''చిన్నీ..జాగ్రత్తగా విను. అతన్నోసారి మనింటికి తీసుకురా! నేను అతనితో మాట్లాడతాను. తరువాత ఏం చేయాలన్నది ఆలోచిద్దాం! అంతదాకా ఈ విషయం మనిద్దరి మధ్యనే వుండనీ! తెలిసిందా?''

మౌనంగా తలూపింది నందిని. ''తల్లి తనకా మాత్రం ధైర్యం ఇస్తే చాలు'' అన్నట్టుగా గుండె ల్నిండా వూపిరి పీల్చుకుంది.

''లే..లేచి..మొహం కడుక్కో..'' లేపింది అక్కణ్ణించి.

నందిని లేచి బాత్రూంకేసి నడిచింది.

వెళుతున్న ఆమెకేసి నిరాశ నిండిన చూపులతో చూసి-తరువాత ఫోన్ దగ్గరకు వెళ్లి నంబర్ డయల్ చేసింది.

అవతల్నించి సమాధానం రాగానే-''ఎవరూ డాక్టర్ కల్పనా?'' అనడిగింది.

రాజేశ్వరి గొంతు గుర్తించిన డాక్టర్ కల్పన-''ఆ..ఆ...నేనేనే...రాజీ..ఏమిటీ విషయం..'' అనడిగింది.

''బిజీగా వున్నావా?'' ముందుగా అడిగింది రాజేశ్వరి.

''ఆ...ఈ బిజీ ఎప్పుడూ వుండేదే కానీ..ఏమిటి విషయం త్వరగా చెప్పు..'' అంది డాక్టర్ కల్పన.

అరనిమిషం పాటు మౌనంగా వుంది రాజేశ్వరి.

ఆ మౌనాన్ని సరిగ్గానే అర్థం చేసుకుంది కల్పన.

''నందిని విషయమా నువ్వు మాట్లాడదలుచుకుంది!'' అనడిగింది.

''ఆ...'' అంది భయం భయంగా.

''ఆ విషయం ఫోన్లో మాట్లాడేకంటే, నేరుగా మాట్లాడితే బాగుంటుందేమో! అరగంటాగి రాగలవా?'' అంది డాక్టర్ కల్పన.

ఆమె అలా టైమివ్వగలగడమే చాలా గొప్ప విషయం. 'రానని' ఎలా చెప్పగలదు?

''వస్తానే'' ఆత్రంగా అంది.

''సరిగ్గా అరగంట గడిచాక బయలుదేరు. ఈలోగా అవుట్ పేషంట్లనందర్నీ పంపి నీ కోసం ఎదురుచూస్తూ వుంటాను'' చెప్పింది డాక్టర్.

''నందినిని కూడా వెంట పెట్టుకు రానా?'' అడిగింది రాజేశ్వరి.

''ఎందుకు? విషయం కన్ఫర్మ్ అయ్యింది రాజీ! అనుమానమే అక్కర్లేదు. నౌ షి ఈజ్ ప్రెగ్నెంట్''

ఆ మాట గుండెల్లో గునపంలా దిగింది రాజేశ్వరికి.

చెయ్యి సన్నగా వణికి, ఫోన్ క్రింద పడబోయింది.

తమాయించుకోగలిగింది అతి కష్టం మీద.

ఫోన్ క్రెడిల్ చేసింది రాజేశ్వరి.

'ఆ మాట అబద్ధమైతే ఎంత బాగుణ్ణు!' అనుకుంటూ.

★★★

రాజేశ్వరి, హాస్పిటల్కి వెళ్లేసరికి ఇంకా ఒకరిద్దరు పేషంట్లు వుండడంతో వెయిటింగ్ హాల్లో కూర్చుని, తను వచ్చిన విషయం తెలియచేయమని, అక్కడున్న రిసెప్షనిస్ట్కి చెప్పింది.

ఉన్న ఒకరిద్దరితో మాట్లాడి పంపించడానికి పావు గంటపైగానే పట్టింది.

తర్వాత-'లోపలికి రమ్మ'ని పిలుపువచ్చింది డాక్టర్ కల్పన దగ్గర్నుంచి. లోపలికి వెళ్లింది రాజేశ్వరి.

''రావే..రా..సారీ..కాసేపు వెయిట్ చేయించాల్సి వచ్చింది'' నవ్వుతూ అంది డాక్టర్ కల్పన.

ఇంటికి వెళ్లే సమయం అవుతున్నా ఆమె మొహంలో కన్పించిన ఫ్రెష్నెస్ చూసి ఆశ్చర్యపోయింది రాజేశ్వరి.

''ఏయ్! రాజీ! ఏంటీ అంతాశ్చర్యం?'' తిరిగి నవ్వింది డాక్టర్ కల్పన.

ఆ నవ్వు మల్లెపూవంత స్వచ్ఛంగా, తెల్లగా వుంది.

''ఎంతందంగా వున్నావే! నువ్వూ, నేనూ ఫ్రెండ్సంటే ఎవరన్నా నమ్ముతారా?'' అడిగింది రాజేశ్వరి.

''ఎవరు నమ్మితే ఎందుకు? నమ్మకపోతే

ఎందుకే! మనిద్దరం ఫ్రెండ్స్మి. మన మీ మనకు నమ్మకం వుండాలి గానీ..''

ఆ మాట విని రెండు నిమిషాలు నంగా ఉండిపోయింది డాక్టర్ కల్పన- ఎత్తబోవు షయా నికి నాంది అన్నట్టుగా.

తరువాత అంది- ''ఏమిటే! నంద ఇలా చేసింది?''

రాజేశ్వరి తలవంచుకుంది. అది తనక వమా నమన్న భావనతో.

''నువ్వెందుకే తలొంచుకోవడం! చే పనికి అది సిగ్గుపడాలి గానీ..'' అంది తిరిగి ర్ కల్పన.

''అయితే..ఈ తొందరపాటు పన్లేమిటి? అంతగా కావా లంటే-పెళ్లి చేసుకో మని అడక్క ఏ



యిందా?''

''అడిగిందట. వాడు ఒప్పుకున్నాట్ట డా''

''ఏమిటి ఒప్పుకోవడం? వాడెలాంటి డో తెలి యదు. కులమేమిటో గోత్రమేమిటో వా వంశమ ర్యాదలేమిటో..ఛీ...ఛీ..నందిని ఇంత తె తక్కు వగా వ్యవహరిస్తుందని అసలు వూహి చ లేదే రాజీ!'' కోపంగా అంది కల్పన.

ఆ మాటల్లో స్నేహితురాలి బాధను పంచుకో వడం వుంది తప్ప, ఎగతాళి లేదు.

''ఇప్పుడేం చేద్దామని?'' తరువాత గింది.

''అదే నాకు పాలుపోవడం లేదు. ఈ విష యంలో నువ్వేమైనా సాయం చేయగ వేమోనని నీకు ఫోన్ చేశాను'' అంది రాజేశ్వరి.

''వూ..ఏదో ఒకటి చెయ్యాలి. ఆల మయ్యే కొద్దీ..అవమానాలు ఎదుర్కోవడానికి సిద్ధంగా వుండాల్సి వస్తుంది. కదా! వాడెవడో ఓసారి పిలి పించి మాట్లాడదాం! ముందు ప్రెగ్నెంటన్న విషయం వాడికి తెలియనివ్వద్దు. అవకాశం చూసు కుని మొహం తప్పిస్తే మనం చెయ్యగలిగింది లేదు'' అంది కల్పన.

అది నిజమేనన్పించింది రాజేశ్వరికి. మన చేయి బండ కింద పడింది నొప్పి కలక్కుండా, ఆ చేయిని బయటికి తీయాలి. ఆవేశపడితే, మన చేయి నలగడం ఖాయం.

తప్పో, ఒప్పో తన కూతురు మరొకరితో కలిసి తప్పు చేసింది. దానికి శిక్ష తన కూతురే అను భవించాలి. దానిని పరిష్కరించడంలో ఆవేశప డితే-జీవితాంతం తన కూతురు శిక్ష అనుభవిం చాల్సి వుంటుంది.

''వాడిని తీసుకురమ్మని నందినికి చెప్పనా'' అడి గింది రాజేశ్వరి తరువాత.

డాక్టర్ కల్పన కొద్దిసేపటి దాకా మౌనంగా వుండి పోయింది. ఏదో ఆలోచిస్తున్నట్టుగా.

కాసేపయ్యాక అంది.

''వాణ్ణి ఇక్కడికి తీసుకురావద్దు. ఇక్కడికి వస్తే వాడికి అనుమానం రావచ్చు. మీ యింటికే రమ్మను. వాడు వచ్చాక ఫోన్ చెయ్యి. నే వస్తాను. అక్కడే మాట్లాడదాం!'' అంది కల్పన.

''అలాగే!'' అని సెలవు తీసుకుని ఇంటికి బయలుదేరింది.

★★★

రాజేశ్వరి ఆఫీసు నుండి ఇంటికి వచ్చేసరికి, ఎవరో అపరిచిత వ్యక్తి సోఫాలో కూర్చుని వుండడం గమనించి, 'ఎవరు మీరు' అనడిగింది.

''నా పేరు ప్రసాద్..నందిని రమ్మని పిలిస్తే..''చెప్పాడు.

విషయం అర్థమయ్యింది రాజేశ్వరికి. ఇంకేం మాట్లాడలేదు. ''అలాగా! కూర్చో..'' అని మాత్రం చెప్పి, లోపలికి వెళ్లిపోయింది.

లోపల నందిని టీ తయారు చేస్తూ కనిపించింది. ''ఇతనేనా నువ్వు ప్రేమించింది'' అనడిగింది రాజే శ్వరి కూతుర్ని.

ఉలిక్కిపడి తల్లి వైపు తిరిగి, అవునన్నట్టుగా తలూపింది నందిని.

**ధనరాజు జ్ఞానేశ్వర్**

''వూ..'' గాఢంగా నిట్టూర్చి మళ్లీ ఇవతలికి వచ్చింది. కల్పనకు ఫోన్ చేసి వచ్చాక ''ఐదు నిమిషాలు కూర్చోండి! ఇప్పుడే వస్తాను'' అన్చెప్పి లోపలికి వెళ్లిపోయింది.

కల్పన వచ్చింది.

ఆ విషయం, ఈ విషయం కదుపుతూ అతని విషయాలన్నీ రాబట్టగలిగింది కల్పన.

రాజేశ్వరి ఇవతలికి వచ్చాక-కల్పన పక్కన కూర్చుంటూ ''మాట్లాడావా?'' అనడిగింది.

''ఆ..నువ్వూ మాట్లాడు'' అంది ఎంతో నిరాసక్తంగా.

నందిని ట్రేలో అందరికీ టీలు, స్నాక్స్ తెచ్చింది.

టీ అందుకుంటూ- ''మీ అమ్మా నాన్న ఏం చేస్తుంటారు బాబూ?'' అనడిగింది.

''వారు లేరు పోయారు. నేను మోటారు షెడ్లో మెకానిక్‌గా పని చేస్తున్నాను'' అన్నాడతను నిర్లక్ష్యంగా.

రాజేశ్వరి ఎంతగా ఉలిక్కిపడిందంటే..టీ ఒలికి, ఆమె చీరపై పడేంతగా.

''మెకానిక్కా?''

చెయ్యగలిగింది లేదు. అమ్మాయి ఇష్టం చూసుకోవాలి.

కల్పన నేరుగా విషయానికి వచ్చింది.

ఆమె మాట్లాడుతున్నంతసేపూ, అతనుగానీ, రాజేశ్వరిగానీ, నందినిగానీ ఏమీ మాట్లాడకుండా, విన్నసాగారు.

అంతా అయ్యాక-ప్రసాద్ మాట్లాడుతూ-నందినిని పెళ్లి చేసుకోవాలంటే ''నాకు లక్ష రూపాయలు కట్నం కావాలి'' అంటూ బాంబు పేల్చాడు.

ముగ్గురూ ఆ మాట విని నిటారుగా అయ్యారు.

ముందుగా తేరుకుంది నందిని. ''నీకు కట్నం కావాలా?'' అంది కోపంగా అతని వంక చూస్తూ.

''చెడిపోయిన ఆడదాన్ని పెళ్లి చేసుకోవాలంటే కావాలి..'' నిర్లక్ష్యంగా అన్నాడతను.

రాజేశ్వరి, కల్పనలు ఇద్దరూ మొహాలు చూసుకున్నారు.

ఇద్దరి మొహాల్లోనూ ఒకే ప్రశ్న- ''ఎలా తెల్సిందతనికీ విషయం?''

ఒక్క ఉదుటున లేచి ప్రసాద్ కాలర్ పట్టుకుంది నందిని. ''నేను నీ వల్లే చెడిపోయాను. నేను చెడిపోతే నీవూ చెడిపోయినట్లే..'' ఇంకేదో అనబోతుండగా కల్పన అడ్డుపడింది.

''నువ్వెళ్లు...తరువాత మాట్లాడతాం'' అన్చెప్పి అతన్ని పంపేసింది.

వలలో చేపలు బాగా పడితే, జాలరి ఎంత సంతోషంగా వెళతాడో, అంత సంతోషంగా అతనక్కడి నుండి నిష్క్రమించాడు.

నందిని సోఫాలో కూర్చుని వలవలా ఏడ్వసాగింది, మోసపోయానన్న బాధతో.

రాజేశ్వరికైతే నోట మాట రావడం లేదు. అలాగే కూర్చుండిపోయింది.

కల్పన వారిద్దరినీ మార్చి మార్చి చూస్తూ ''అలా వుంటే ఎలాగే! చూడు పసిపిల్ల నందిని ఎంతగా బాధపడుతోందో'' అంది.

''అలాంటి జులాయి వెధవది ప్రేమనుకున్నందుకు ఏడవనీ. ఒక్కసారిగా చచ్చినా నే బాధపడను'' కోపంగా అనేసి అక్కణ్ణించి లేచి వెళ్లిపోయింది రాజేశ్వరి..

★★★

నందిని తన దగ్గరకు రావడం చూసి

''ఏమిటి నందినీ..ఎనీ ప్రాబ్లం?'' అడిగింది ఆత్రంగా కల్పన.

''ఆంటీ! మీరు నాకో హెల్ప్ చెయ్యగలరా?'' అడిగింది నందిని.

''చెప్పమ్మా! ఏం కావాలి?''

''నాకు..నాకు..అబార్షన్ చెయ్యండి ఆంటీ!'' నిశ్చలంగా చెప్పింది నందిని!

చాలా సాధారణ విషయం విన్నట్లుగా, అలాగే చూస్తుండిపోయింది కల్పన.

తరువాత అంది. ''ఆవేశంతో మాట్లాడకు. బాగా ఆలోచించి నిర్ణయం తీసుకో! మీ అమ్మకీ విషయం చెప్పావా?''

''వద్దాంటీ! అమ్మకీ విషయం తెలియనివ్వద్దు. ప్రసాద్ ఇలా నన్ను మోసం చేస్తాడని అనుకోలేదు. ముందే తెలుసుంటే-ఇంతదూరం రానిచ్చేదాన్ని కాదు.''

కొద్దిసేపు నిశ్శబ్దంగా వున్నారిద్దరూ.

''కాదు నందినీ! మీ అమ్మనేదో సేవ్ చేస్తున్నాననుకుని, అర్థం లేని త్యాగం చెయ్యకు. ఓసారి విషయం మీ అమ్మతో మాట్లాడు..పోనీ..నీకు భయంగా వుంటే చెప్పు..దానితో నే మాట్లాడతాను..'' అనునయంగా అంది కల్పన.

నిర్వేదంగా నవ్వింది నందిని.

''అమ్మకు భయపడేదాన్నే అయితే, నా ప్రేమ, ప్రెగ్నెన్సీ ఏదీ చెప్పుండేదాన్ని కాదాంటీ. అమ్మ నాకు అమ్మ మాత్రమే కాదు. నా వెల్ విషర్, మై గైడ్, మై ఫిలాసఫర్. ఎవ్విరీథింగ్ టుమి..కానీ అది ఆలస్యంగా తెలుసుకున్నాను.''

ఆ మాటలంటుంటే-నందిని కళ్లు ధారాపాతంగా వర్షించసాగాయి. అవి ఆమె తల్లి మీదున్న మమకారానికి ప్రత్యక్ష సాక్ష్యాల్లా తోచాయి కల్పనకి.

ఆ మాటలు వింటుంటే-కల్పన కళ్లలోనూ నీరూరింది. ఎంతో ఆర్ద్రంగా

''...అలాంటి అమ్మని ఇంతదాకా ఎంతో బాధపెట్టాను. ఇంకా బాధపెడుతూనే వుండడమంటే-భరించడానికి తను సిద్ధమేమో..కాని, పెట్టడానికి నేను రాక్షసిని కాను. మనిషిని. ఆమెలో వున్న రక్తమే నాలోనూ ప్రవహిస్తోంది. దానికి న్యాయం చెయ్యాలిగా!''

నందిని మాటలు ఓ అమాయకమైన అమ్మాయి మాటల్లా లేవు. ఓ దెబ్బతిన్న మూగలేడి వేదనల్లా వున్నాయి.

''నందినీ! నా మాట వినమ్మా. అతన్నోసారి మళ్లీ పిలిచి మాట్లాడదాం! అతను కోరినంత డబ్బు ఇద్దాం. పోతే పోయింది వెధవ డబ్బు. మీ అమ్మకు నీ సుఖం కంటే ఏదెక్కువ కాదు గదా!'' కల్పన అంది.

''వద్దాంటీ. ఆ నీచుడి వల్ల ఇప్పటికి కోల్పోయింది చాలు. అమ్మని బాధపెట్టింది చాలు. చెల్లెలు మాత్రం నాలా అమాయకంగా ఉండకుండా చూసుకుంటాను. అమ్మకి ఇక ఎలాంటి మనస్తాపం కలగనివ్వను.''

కల్పన నోట మాట రాక అలా చూస్తుండిపోయింది.

ఓ చిన్న చేదు అనుభవానికి ఎంత పవరుంది? అది మనిషిని ఎన్ని రకాలుగా ఆలోచింప చేస్తుంది. ఎన్ని కోణాలను తడుముతుంది. అందుకే అన్నారు-'అనుభవం మీదే అన్నీ తెలియాలని'

''ఇక నీ నిర్ణయం మారదా నందినీ..'' చివరిసారిగా అడిగింది-తనూ ఆమె అంగీకారానికి వస్తున్నట్టుగా.

''మార్చుకునే దాన్ని నిర్ణయం అంటారా ఆంటీ?'' నవ్వుతూ అంది నందిని.

కానీ ఆ నవ్వులో జీవితాన్ని తెలుసుకున్న విషాదం వుంది.

★

